




సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 9 మే 2025 పేజీలు 8


# రైల్వే క్వార్టర్స్‌లోఎమ్మెల్యే పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని ప్రశాంత్ నగర్ రైల్వే క్వార్టర్స్ లో గురు వారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన, స్థానికుల వినతి మేరకు రైల్వే పరిధిలోని ప్రొబెల్స్ స్కూల్ నుండి శ్రీ పురి కాలనీ వరకు ఉన్న రోడ్లను పరిశీలించారు. అధ్వాన్నంగా మారిన రోడ్డు సమస్యలను తాను రైల్వే అధికారుల దృూఎష్టికి తీసుకుని వెళ్ళి నూత నంగా రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుం టానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులకు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే అటు మౌలాలి రైల్వే క్వార్టర్స్, ఇటు. ప్రొఫెసర్ జయశంకర్ నగర్, వసంతపురి, కాలనీ వాసు లకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. ఈ మార్గం ద్వారా వెళ్లే కాలనీ వాసులకు, వివిధ పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, వెంకన్న, మేకల రాముయాదవ్, రమేష్, లక్ష్మి, ఉపేందర్, బాబు, శివకుమార్, వెంకటేష్, పి. శీను, బాలరాజు,నర్సింగ్ రావు, ఓం రాజ్, శ్రీకాంత్, మురళీ, నాయుడు,సాయి గౌడ్, సుమన్ గౌడ్,సింధు కాలేజ్ ప్రిన్సిపల్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లి నియోకజకర్గంను

# అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

## పిఏసి ఛైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పీఏసీ ఛైర్మన్ గాంధీ తెలియచేసారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని కమల ప్రసన్న నగర్, మెడికల్ సొసైటీ, కుమ్మరి బస్తి కాలనీలలో రూ. 35.00 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ రోజాదేవి రంగరావు జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఏసి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళు తున్నాం అని అన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ

మిగతా 2లో

# అందాల భామలు మీకు ఓట్లు వేయరు

- మీకు ఓట్లు వేసిన పేదలను పట్టించుకోండి
- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ





హయత్ నగర్, మేజర్ న్యూస్ః అందాల బామలు మీకు ఓట్లు వేయరని, ఓట్లు వేసిన పేదలను పట్టించుకోండని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సీఎం రేవంతడ్డిని కోరారు. గురువారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్-3 లో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన గుడిసెలను ఆయన సీపీఐ ఎం ఎల్ సి నెల్లికంటి సత్యంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తాము సర్వం కోల్పోయామని, తమ సర్టిఫికెట్స్ కాలిపోయాయని బాధితులు తమ గోడును వారి వద్ద వెల్లబోసుకున్నారు. పలువురు దాతలు ఇచ్చిన బకెట్లు, దుప్పట్లు, టవల్స్ ను వారు బాధితులకు పంపిణీ చేశారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో గుడిసెలు కాలిపోవడం బాధాకరమని, ప్రమాద బాధితులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు వారికీ ఎలా ంటి నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. అందాల పోటీలకు వచ్చిన యువతులు వారి అందాలను చూపించి వెళ్లి పోతారని, వాళ్లు మీకు ఓట్లు వేయరని, అందాల పోటీలపై పెట్టిన శ్రద్ధను పేదల బతుకులు మార్చడంపై పెట్టాలని ఆయన కోరారు. **బాదిత కుటుంబాలను ఆదుకోవాలి.. - ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం..** గుడిసెలు కాలిపోయిన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సాయం మరింత పెంచి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను వారికి కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే మా లక్ష్యం

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి





హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రజా శ్రేయస్సే మా లక్ష్యమని, మేము మాటలు కాదు అభివృఎద్ధి చేసి చూపిస్తామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఆయన మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న యూజీడి ట్రంక్ లైన్ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంజలి రెసిడెన్సి లో నుండి వెళ్తున్న ట్రంక్ లైన్ పనులకు ఎలాంటి అడ్డంకులు కలిగించకుండా ముందుకు కొనసాగించాలని, పనులు నాణ్యతతో వచ్చే పట్టాలని సూచించారు. పక్కనే ఉన్న వెంచర్ కి సంబంధించిన డెవలపర్స్ వారితో మాట్లాడటం జరిగిందని, పైప్ లైన్ ను వెంచర్ లో నుండి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవరు ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఉపేక్షించేది లేదని హైడ్రా, సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని, ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం కాకుండా కాపాడుతామని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సోమనాథ్, రవీందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, మురళి, అమరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రామ్మోహనవ్రు, శ్రీహరి, విష్ణు మోహన్, గోవర్ధన్ చారి, ఓంకార్ చారి, రామారావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మదర్స్ డే సందర్భంగా తల్లులకు ఉచిత ప్రవేశం అందిస్తున్న వండర్లా




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): వండర్లా హాలిడేస్ లిమిటెడ్ ఈ మదర్స్ డే సందర్భంగా తల్లులకు ప్రత్యేక గౌరవం అందిస్తూ, దేశవ్యాప్తంగా తన అమ్యూజ్మెంట్ పార్కులన్నింటి లో ఉచిత ప్రవేశాన్ని అందిస్తోంది. మే 10,11 తేదీలలో, తమ పిల్లలతో కలిసి వండర్లా పార్కులను సందర్శించే తల్లులకు, కొచ్చి, బెంగళూరు, హైదరాబాద్, భువనేశ్వర్ లో ఉచిత ప్రవేశం లభిస్తుంది. ఈ పరిమితకాల ఆఫర్ ద్వారా, బహుమతులకు భిన్నంగా, కుటుంబ సభ్యులు కలిసి గడిపే ఆనందకరమైన క్షణాలను ప్రోత్సహిస్తోంది. వేసవి సెలవుల సందర్భంగా సందర్శకుల అనుభూతిని మరింత మెరుగుపరిచేందుకు వండర్లా హైదరాబాద్ ఇటీవల స్కేరీ హౌస్,ఆర్కేడ్ గేమ్స్ వంటి కొత్త ఆకర్షణలను ప్రవేశపెట్టింది. వాటర్ రైడ్స్ థ్రిల్లింగ్ రైడ్స్ వరకు అంతా కలిసి ఆనందకరమైన, మరవురాని జ్ఞాపకాలను సృఎష్టించుకునేలా చేయడంపై ఈ కార్యక్రమం తన దృఎష్టి కేంద్రీకరించింది.ఒక ఆన్లైన్ బుకింగ్ ట్రాన్సాక్షన్ ద్వారా ఒక చైల్డ్ టికెట్ తో పాటు కనీసం మూడు టిక్కెట్లు బుక్ చేసుకునే కుటుంబాలకు ఈ ఆఫర్ వర్తిస్తుంది, ఇందులో తల్లికి ఉచిత ప్రవేశం లభిస్తుంది. కాంబో ఆఫర్ - టికెట్ మీల్స్ ఆఫర్లకు కూడా వర్తిస్తుంది. ఇది ఫుల్ డే విహారయాత్రకు అనుకూలమైన ఎంపికగా ఉంటుంది. ఈ ఆఫర్ ఆన్లైన్ బుకింగ్లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.ఉచిత ప్రవేశ కార్యక్రమానికి అనుబంధంగా, వండర్లా మదర్స్ డేను తన అన్ని పార్కులలో అనుబంధం, ఆహ్లాదం, ఆనందపు స్పర్శతో నిండిన ఆనందకరమైన వేడుకగా మారుస్తోంది. ఉత్సాహభరితమైన మామ్, మీ ఆటలు లైవ్ ఎంటర్టైయిన్మెంట్, క్రీమ్ ది కేక్ కాంటెస్ట్, ప్రతి పార్క్ కూడా కుటుంబాలతో కలిసి వేడుక చేసుకోడానికి ప్రత్యేకమైన మార్గాలను అందిస్తుంది. ఎంపిక చేసిన వండర్లా పార్కుల్లో కాంటెస్ట్ లో పాల్గొన్న తల్లుల కోసం మసాజ్ కుర్చీలు, ఫిష్ స్పా అనుభవాలతో కూడిన జోన్లను కూడా కలిగి ఉంటాయి. అంతేగాకుండా, పోటీల విజేతలకు ప్రత్యేకంగా క్యూరేటెడ్ బఫేను ఆస్వాదించే అవ కాశం ఉంటుంది. పిల్లలు తమ తల్లుల కోసం కేక్ తయారు చేయడం, లేదా ఫన్ గేమ్స్ ఆటల్లో కలిసి నవ్వుకునే ఈ క్షణాలన్నీ తల్లితనంలో..ఈ మదర్స్ డే సందర్భంగా సాధారణ బహుమతులను మించి చేయాలనే ఉద్దేశంతో ముందు కొచ్చాం, అని వండర్లా హాలిడేస్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ ధీరన్ సింగ్ చౌధరీ తెలిపారు. తల్లికి ఇవ్వగలిగే అత్యుత్తమ బహుమతి – మీ సమయం అని మేము నమ్ముతాం. ఈ ప్రత్యేక ఆఫర్ ద్వారా: కుటుంబ సభ్యులు దినచర్యల నుంచి కొంతకాలం విరామం తీసుకొని ఆనందకరమైనదిగా, నిలిచిపోయే జ్ఞాపకాలను కలసి సృఎష్టించాలన్నదే మా ఉద్దేశ్యం. గొప్ప, వేడుకలు ఎప్పుడూ ధవ్యంగా ఉండాల్సిన అవసరం లేదు – కలిసి గడిపే సమయం నుంచే నిజమైన ఆనందం పుట్టుకొస్తుంది. అలాంటి అనుభూతులకు వండర్ల కన్నా మంచిది మరొకటి ఉండదని మేము నమ్ముతున్నాం..వండర్లా సందర్శకులు తమ ఎంట్రీ టిక్కెట్లను ://../ లో ఆన్లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే బుక్ చేసుకోవచ్చు లేదా కస్టమర్లు పార్క్ కౌంటర్ల నుండి నేరుగా టిక్కెట్లను కొనుగోలు చేయవచ్చు లేదా దిగువ నంబర్లలో సంప్రదించవచ్చు:

## వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ నుండి మెడల్ ఆఫ్ ఆనర్ గౌరవం పొందిన మొట్టమొదటి భారతదేశ న్యాయవాది, భువన్ రిభు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశ న్యాయ రంగానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా, ప్రముఖ బాలల హక్కుల న్యాయవాది భువన్ రిభు, వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ నుండి 'మెడల్ ఆఫ్ ఆనర్' పొందిన మొట్టమొదటి భారతీయ న్యాయవాదిగా నిలిచారు. మే 4 నుండి మే 6 వరకు డొమినికన్ రిపబ్లిక్‌లో జరిగిన వరల్డ్ లా కాంగ్రెస్‌లో 70 దేశాల నుండి వచ్చిన 1500కు పైగా న్యాయ నిపుణులు, 300 ప్రసంగకర్తల సమక్షంలో ఈ గౌరవం అందించబడింది. రెండు దశాబ్దాలుగా న్యాయ పరమైన జోక్యం మరియు అట్టడుగు స్థాయిలో చైతన్యాన్ని ఉపయోగించి బాలల రక్షణ కోసం చేసిన పనికి ఈ గౌరవం లభించింది.ప్రపంచంలోనే అతి పురాతన మరియు ప్రభావవంతమైన న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ పండితుల నెట్‌వర్క్ వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ 1963లో స్థాపించబడింది. గతంలో సర్ విన్స్టన్ చెర్చిల్, నెల్సన్ మాండేలా, రూత్ బేడర్ గిన్స్‌బర్గ్, స్పెయిన్ రాజు ఫెలిప్ వి ఐ , రెనె కాసిన్ మరియు కెర్రీ కెన్నడీలకు ఈ గౌరవాన్ని అందించింది. గత 20 ఏళ్లలో భువన్ రిభు 60 పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్లు దాఖలు చేసి, భారత సుప్రీంకోర్టు మరియు వివిధ హైకోర్టుల్లో చారిత్రక తీర్పులను పొందారు. తెలంగాణలోని 25 జిల్లాల్లో బాలల రక్షణ మరియు బాల్య వివాహ నిర్మూలన కోసం 10 ఎన్జీఓలతో కలిసి జస్ట రైట్స్ ఫర్ చిల్డ్రన్ పనిచేస్తోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019%–%21) ప్రకారం రాష్ట్రంలో బాల్య వివాహాల పరిస్థితి తీవ్రంగా, 23.5 శాతం, ఉంది.అవార్డు స్వీకార సమయంలో భువన్ రిభు మాట్లాడుతూ, "బాలలు న్యాయం కోసం ఒంటరిగా పోరాడకూడదు. చట్టం వారికి రక్షణ కవచంగా ఉండాలి, న్యాయం వారి హక్కుగా ఉండాలి," అని అన్నారు. ఈ గౌరవాన్ని డొమినికన్ రిపబ్లిక్ కార్మిక శాఖ మంత్రి ఎడీ ఒలివారెస్ ఓర్టేగా మరియు వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జావియర్ క్రెమాడెస్ అందించారు. మహిళా మంత్రి మైరా జిమెనెజ్ కూడా కార్యక్రమంలో హాజరయ్యారు.

### శేరిలింగంపల్లి నియోకజకర్గంను

# అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

మొదటి పేజి తరువాయి : ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని తెలియచేసారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులు సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్లు ప్రియాంక, ఝాన్సీ నాయకులు కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృత్రిమ మేధపై ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ

### 15 నుంచి నెల రోజుల పాటు

### -ప్రపంచంలో మొదటి తెలుగు ఎల్ఎల్ఎం రూపొందించడమే లక్ష్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇంజనీరింగ్ విద్యార్థులకు కృఎత్రిమ మేధపై నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా 'సమ్మర్ ఆఫ్ ఏఐ' శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విశ్వం. ఏఐ సెంటర్ హెడ్, కిరణ్ చంద్ర తెలిపారు. శత సహస్ర యాగం అనే ఈ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ నెల రోజుల పాటు జరగనుందన్నారు. ప్రపంచంలో మొదటి తెలుగు లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం) అభివృఎద్ధికి తోడ్పాటు అందించనుందన్నారు. దీని ద్వారా తెలుగు రాష్ట్రాలలో ఉన్న లక్ష మందికి పైగా ఇంజినీరింగ్ విద్యార్థులకు లబ్ధి చేకూరనుంద న్నారు. ఐఐఐటీ హైదరాబాద్, స్వేచ్ఛ, మెటా, హెచ్వైఎస్ఈఏ, ఒజోనెటెల్ తదితర సంస్థల సహకారంతో ఇది రూపుదిద్దుకుందన్నారు. విద్యార్థులు ఏఐ/ ఎంఎల్ ప్రాథమికాంశాలు, డేటా ప్రిపరేషన్, మోడల్ బిల్డింగ్, డిప్లాయ్మెంట్ వంటి అంశాలలో నైపుణ్యం పొందుతారన్నారు. ఈ హైబ్రిడ్ (ఆన్లైన్, ఆఫ్లైన్) కోర్సు ద్వారా విద్యార్థులు తెలుగు ఎల్ఎల్ఎం అభివృఎద్ధిలో భాగస్వాములవుతారన్నారు. ఇందులో డేటా సేకరణ, డేటా క్యూరేషన్, ఇండిక్ (తెలుగు) డేటాసెట్ నిర్మాణం, ఆపై ఆ డేటా ఆధారంగా విద్యార్థులు ఏఐ మోడల్ అభివృఎద్ధిని సమగ్రంగా నేర్చుకుంటారని తెలిపారు. ఈ కోర్సు సైద్ధాంతిక అభ్యాసాన్ని ఏఐ పరిష్కారాలతో అనుసంధానించేందుకు రూపొందించామన్నారు. ఇది ప్రాథమిక ఏఐ నైపుణ్యాలు, ఏఐ, మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) సూత్రాలు, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం), జనరేటివ్ ఏఐ అభివృఎద్ధి, ఎల్ఎల్ఎంల శిక్షణ కోసం అవసరమైన డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ సాంకేతికతలను అందించడంపై దృఎష్టి సారిస్తుందని తెలిపారు. ఈ కోర్సులో డేటా సేకరణ, డేటా శుద్ధి, ఇండిక్ (తెలుగు) డేటాసెట్ల నిర్మాణం, ఆ డేటా ఆధారంగా ఏఐ మోడల్ను నిర్మించే పూర్తి ప్రయాణాన్ని అర్థం చేసుకుంటారన్నారు. ఈ ఇంటర్న్షిప్ 'తెలుగు ఎల్ఎల్ఎం'(లార్జ్ లాంగ్వేజ్ మోడల్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉంటుంద న్నారు. ఇంటర్న్లు డిజిటల్–ఫస్ట్ డేటా సేకరణలో భాగంగా పని చేస్తారన్నారు. ఇందులో జానపద సాహిత్యం, చారిత్రక గ్రంథాలు, ప్రాంతీయ వార్తల ఆర్కైవ్స్ ఉంటాయన్నారు. ఈ డేటాను శుద్ధి చేయడంలో సహాయం చేస్తూ.. చివరికి తెలుగు ఎల్ఎల్ఎం అభివృఎద్ధి బృఎందంలో భాగమవుతారన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఇంటర్న్లు టెక్ కంపెనీలు, ఐఐఐటీ–హెచ్ వంటి పరిశోధనా సంస్థలతో మరింత లోతైన ఇంటర్న్షిప్ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఈ ఇంటర్న్షిప్ ముగింపులో రామ్ మిర్యాల లైవ్ మ్యూజిక్ కచేరీతో 'గ్రాండ్ ఫినాలే' జరగనుందన్నారు. ఇతర గాయకులు కూడా హాజరు కానున్నారన్నారు.సమ్మర్ ఆఫ్ ఏఐ ప్రోగ్రాం హైబ్రిడ్ మోడల్ను అనుసరిస్తూ.. ఆన్లైన్ అభ్యాసాన్ని తెలంగాణలోని ఏడు కేంద్రాల్లో (వరంగల్, హైదరాబాద్, కరీంనగర్ తదితర నగరాల్లో) ఆఫ్ లైన్ సమావేశాలతో మిళితం చేస్తుందన్నారు. విద్యార్థులు వారాంతపు వరా పుల్లో ప్రాజెక్టులపై పని చేస్తారన్నారు. డేటా.ఏఐ (.) సంస్థ నిర్వహిస్తున్న రిసోర్స్ లాంగ్వేజ్ ఏఐ పరిశోధనకు ప్రత్యక్షంగా మద్దతు ఇస్తుందన్నారు. తెలుగు ఎల్ఎల్ఎం అభివృఎద్ధి కార్యక్రమం, కృఎత్రిమ మేధస్సు విద్యను గ్రామీణ సాంస్కృఎతిక పరిరక్షణతో మిళితం చేస్తూ.. సమాజ సహకారంతో అభివృఎద్ధి చేసే వినూత్న విధానాన్ని చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమం రెండు ప్రధాన లోపాలను అధిగమించనుందన్నారు. భారత్లో ఏఐ నిపుణుల కొరత, డిజిటల్ ప్రపంచంలో తెలుగు భాషా వనరుల కొరతను తీర్చనుందన్నారు. ప్రస్తుతం ఇంటర్నెట్లో తెలుగుకు మద్దతు ఇచ్చే వనరులు 0.1 శాతం కన్నా తక్కువగా ఉన్నాయన్నారు. ఈ ఇంటర్న్ షిప్కు ఇంజినీరింగ్ అండర్గ్రాడ్యుయేట్లకు అర్హత ఉందన్నారు. నాలుగు బాచ్లు ఉంటాయన్నారు. ఒక్కో బ్యాచ్లో 25,000 మంది విద్యార్థులు ఉంటారని తెలిపారు.

# అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

### –స్వల్పగాయాలతో బయటపడ్డ ప్రయాణికులు

చేవెళ్ల, మేజర్న్యూస్ (మే 8)ః ఆర్టీసీ బస్సు కమాన్ పట్టీలు విరిగి బస్సు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని మీర్జగూడ రెవెన్యూ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి కోస్గి వెళ్తున్న ఆర్టీసీ బస్సు చేవెళ్ల పరిధిలోకి రాగానే బస్సు కమాన్పట్టీలు ఒక్కసారిగా విరిగిపోవడంతో రన్నింగ్‌లోనే ఆర్టీసీ బస్సు రోడ్డు కిందకు దూసుకుపోయింది. డ్రైవర్ అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పడంతో ఒక్కసారిగా ప్రయాణికులు ఊపిరి పిల్చుకున్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వారికి స్వల్పగాయాలు అయ్యాయి. బస్సులో దాదాపు 100 ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది.

# ఐసీఎంఆర్-ఎన్ఐఎన్‌లో శాస్త్రీయ మోసం, నిధుల దుర్వినియోగం

## సెంటెగ్రో స్వచ్ఛంద సంస్థ ఆరోపణ

హైదరాబాద్, మేజర్ న్యూస్,: హైదరాబాద్ నగరంలోని ఐసీఎంఆర్-ఎన్ఐఎన్‌లో పురుగు మందుల అవశేషాల విశ్లేషణ విషయంలో భారీ శాస్త్రీయ మోసం, నిధుల దుర్వినియోగం జరిగాయని ముంబైకి చెందిన సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ అగ్రికల్చర్ (సెంటెగ్రో) అనే స్వచ్ఛంద సంస్థ ఆరోపించింది.కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేసే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)కు ఏడాదికి దాదాపు రూ.4వేల కోట్ల బడ్జెట్ ఉంటుంది. ఈ ఐసీఎంఆర్ పరిధిలో పనిచేసే హైదరాబాద్‌లోని జాతీయ పోషకాహార సంస్థ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ - ఎన్ఐఎన్). సమాచార హక్కు చట్టం కింద సేకరించిన సమాచారం ప్రకారం, ఎన్ఐఎన్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ఎన్. సిన్హా (ఫోన్ నెం. 040-27197405), జూనియర్ శాస్త్రవేత్త దిలేశ్వర్ కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన బూటకపు పరిశోధన వివరాలు తెలిశాయి. దిలేశ్వర్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పీహెచ్‌డీ చేస్తున్నారు. ఆర్గానోఫాస్ఫేట్ క్రిమిసంహారక మందుల ప్రభావానికి గురైన మొక్కల న్యూరోబిహేవియరల్, బయోజెనిక్ అమైన్ల వ్యక్తీకరణలపై పరిశోధన చేయడానికి డాక్టర్ ఎస్ఎన్ సిన్హాకు ఐసీఎంఆర్ రూ .41.47 లక్షలు కేటాయించింది.ఈ మొత్తాన్ని ఉపయోగించి డాక్టర్ ఎస్.ఎన్.సిన్హా, దిలేశ్వర్ కుమార్ 6 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అయితే ఆ పత్రాలు నకిలీ,తప్పుడు సమాచారం తో నిండి ఉన్నాయని సెంటెగ్రో కనుగొంది. ఈ నివేదికలు ప్రాథమిక పరిశీలనకు కూడా నిలబడవని, విశ్వవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన శాస్త్రీయ నియమాలు,సూత్రాలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని సెంటెగ్రో బలమైన సాక్ష్యాలను అందించింది. ఆశ్చర్యకరంగా ఐసీఎంఆర్ (ఢిల్లీ), ఎన్ఐఎన్ (హైదరాబాద్),ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాద్) ఈ మోసానికి సంబంధించి పక్కా ఆధారాలను పరిశీలించిన తర్వాత కూడా మౌనం దాల్చాయి. ఎన్ఐఎన్ మాత్రం తాను ప్రచురించిన ఆరు పరిశోధక పత్రాల్లో ఒకదాన్ని ఉపసంహరించుకుంది.
దిలేశ్వర్ కుమార్‌కు సీఎస్ఐఆర్ ఫెలోషిప్ కూడా లభించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అంటే.. ఈ మోసపూరిత పరిశోధనకు రెండు వేర్వేరు ప్రభుత్వ సంస్థలైన ఐసీఎంఆర్, సీఎస్ఐఆర్‌ల మద్దతు ఆయనకు లభించింది.
దీనిపై వెంటనే తగిన దర్యాప్తు జరిపించి, ప్రజలకు సైన్స్‌పై ఉన్న నమ్మకాన్ని తప్పుడు నివేదికలతో చెడగొట్టినవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖా మంత్రి జేపీ నడ్డాను సెంటెగ్రో కోరింది. అలాగే తెలంగాణ గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ కులపతి అయిన జిష్ణుదేవ్ వర్మ కూడా ఈ విషయంలో జోక్యం చేసుకుని, దిలేశ్వర్ కుమార్‌కు ఓయూ నుంచి పీహెచ్‌డీ మంజూరు కాకుండా ఆపాలని సెంటెగ్రో విజ్ఞప్తి చేసింది. ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలు. ప్రజలు చెల్లిస్తున్న పన్నుల నుంచే వాటికి నిధులు సమకూరుతాయి. పరిశోధనకు కేటాయించిన రూ.41.47 లక్షల నిధులను దుర్వినియోగం చేస్తూ పైన పేర్కొన్న శాస్త్రవేత్తలు రూపొందించిన నకిలీ, ఫోర్జరీ డేటా గురించి రెండు సంస్థలకూ తెలిసింది. శాస్త్రీయ మోసాన్ని క్రిమినల్, ఆర్థిక నేరంగా పరిగణించాలని, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 2023 లోని సెక్షన్ 111 (1) (3) ప్రకారం నేరస్థులను శిక్షించాలని అధికారులను సెంటెగ్రో కోరింది. 2016లో చండీగఢ్ కు చెందిన ఇద్దరు సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తలను శాస్త్రీయ దుష్ప్రవర్తన కారణంగా విధుల నుంచి తొలగించారు. ఐసీఎంఆర్-ఎన్ఐఎన్‌లో జరిగిన మోసానికి పాల్పడిన శాస్త్రవేత్తలపైనా ఇదే తరహాలో చర్యలు తీసుకోవాలని సెంటెగ్రో కోరుతోంది.

# గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



కొంపల్లి, మేజర్ న్యూస్ : అపస్మారకస్థితిలో ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి ఈ నెల 5వ తేదీన గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందడం జరిగిందని పేట్ బషీరాబాద్ పోలీసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం ఈ నెల 2వ తేదీన సుమారు మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో మైసమ్మగూడ చెర్మాస్ రోడ్‌లో ఒక గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో రోడ్డు పక్కన పడి ఉండటంతో స్థానికులు 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా సుమారు 50 నుండి 60 సంవత్సరాల వయస్సు గల ఒక వ్యక్తి ఎరుపు, నలుపు గీతల షర్ట్, యాష్ కలర్ ప్యాంట్ ధరించి వున్నాడని, అతడిని వెంటనే 108 అంబులెన్సులో గాంధీ హాస్పిటల్‌కి చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీన మ. 15.00 గంటలకు గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మరణించినట్టు గాంధీ హాస్పిటల్ వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపారు. ఇంత వరకు ఆ వ్యక్తి సంబందీకులు గానీ, ఆచూకీ తెలియరాలేదని, దీనిపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కొల్కులపల్లిలో గుండెపోటుతో మొగుతాల బిక్షమయ్యగౌడ్ మృతి

★నివాళులర్పించి కుటుంబీకులకు ఆర్థికసహాయం చేసిన ఏఎంసి మాజీ చైర్మన్ బికెఆర్ దంపతులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 08): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన మొగుతాల బిక్షమయ్య గౌడ్ గుండెపోటుకు గురై బుధవారం రాత్రి మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు భట్టు అనురాధరెడ్డి దంపతులు బిక్షమయ్యగౌడ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట గౌడసంఘం నాయకులు మొగుతాల పర్వతాలుగౌడ్, విజయ్‌గౌడ్, బాలకృష్ణ, మట్ట శ్రీను, పుల్లెల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ , గ్రామస్థులు ఉన్నారు.

# ప్రజల అభిప్రాయ సేకరణ

## క్యూఆర్ కోడ్ - స్కాన్‌లో ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా బాలానగర్ ఎంపిక




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఎన్నో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పోలీసుశాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు, పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ లభిస్తోందా? ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఇటీవల కొత్త ప్రయత్నం క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ విధానాన్ని చేపట్టింది.ఇటీవల ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా డీజీపీ ఆఫీస్ ప్రతినిధులు రాష్ట్ర పరదిలో 10 ఉత్తమ పోలీస్ స్టేషనలను ఏమిపిక చేశారు. అందులో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికైందని సీఐ నర్సింహా రాజు పత్రిక ప్రకటనలో గర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, తమ పనితీరును స్వయంగా తెలుసుకుని మెరుగుప రుచుకోవాలని అందుకు ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ను ప్రవేశపెట్టినట్టు సీఐ పేర్కొన్నారు. రాష్ట్రంలో 9వ స్థానం సాధించినందుకు స్థానిక ప్రజలకు, సిబ్బందికి, ప్రజలు తమ పై ఉంచిన నమ్మకాన్ని, ఆధరణకు ఆయన కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క ఘనత సాధించడంలో సైబరాబాద్ సిపి, బాలానగర్ డీసీపీ, ఏడీసీపీ, ఏసీపీ, ఇతర ఉన్నత అధికారుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. దీనికి సంబంధించి ఈ నేల 17వ తేదీన డీజీపీ కార్యాలయంలో బహుమతి పురస్కారం ఉందని అన్నారు. పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణలో క్యూఆర్ కోడ్ను ప్రజలు స్కాన్ చేస్తే ఇంగ్లిషు, తెలుగులో పోలీసుల గురించి పలు ప్రశ్నలకు సమాధానాలు టైప్ చేసి పంపవచ్చు లేదా వాయిస్ ద్వారా అయినా సమాధానం ఇవ్వవచ్చు. ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఆయా పోలీస్ స్టేషన్ల పనితీరుపై ర్యాంకులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

# బీజేపీ బలోపేతానికి కృషి

## -బీజేపీ మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 8) : భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులుగా ఎన్నికైన మున్నూర్ శ్రీకాంత్‌ను గురువారం చేవెళ్ల బీజేపీ నాయకులు స్వీట్లు తినిపించి, శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.... బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీలో అందరిని కలుపుకుని చేవెళ్లలో పార్టీని పటిష్టపరుస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ తనకు అధ్యక్ష పదవి కట్టబెట్టిందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధితో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. తన పదవికి సహకరించి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి, కృష్ణగౌడ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్, నాయకులు కరుణాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న చింపుల సత్యానారాయణరెడ్డి

## -రూ.1లక్ష30వేలతో స్నేహితుడికి స్కూటీ అందజేత

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 8) : తనతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుడు దివ్యాంగుడు పడుతున్న ఇబ్బందులు గుర్తించి స్నేహితుడు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి మానవత్వం చాటుకున్నాడు. చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామానికి చెందిన కావలి హన్మయ్య(అంగవైకల్యం) చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1980-81సంవత్సరంలో చదువు కున్నాడు. ఇటీవల పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు. హన్మయ్య ప్రయాణం సాగిం చేందుకు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్య నారాయణరెడ్డి స్వంత డబ్బులు రూ.1లక్ష30వేలతో స్కూటీ కొనుగోలు చేసి గురువారం తోటి పూర్వ విద్యార్థులతో కలిసి చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో పూజ చేయించి హన్మయ్యకు కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి మాట్లా డుతూ.... తనతో పాటు చదువుకున్న హన్మయ్య చిన్న నాటి నుంచే దివ్యాంగుడుగా ఉన్నాడని, చదువుకున్న రోజుల్లో తమతో పాటే కలిసి మెలిసి ఉండేవాడన్నారు. తనకు స్కూటీ ఇప్పించాలని హన్మయ్య కోరడంతో ఈ చిన్న సహాయం చేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న స్నేహితులకు తమవంతు సహకారం అందించాలని సూచించారు. సేవభావాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. మంచి మనస్సుతో స్నేహితునికి స్కూటీ కొనిచ్చి మానవత్వం చాటుకున్న చింపుల సత్యానారాయణరెడ్డిని పలువురు అభినందించారు. అనంతరం హన్మయ్యను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఖాజాపాషా, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, కాసుల రాఘవేందర్‌గౌడ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్‌కుమార్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి

## జిహెచ్ఎంసి నూతన కమిషనర్ కర్ణన్ కోరిన అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు,



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని జిహెచ్ఎంసి నూతన కమిషనర్ కర్ణన్ ను, అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో నూతన కమిషనర్ కన్నన్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. జిహెచ్ఎంసి పరిధిలో ఖాళీగున్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల్ని భర్తీ చేయాలని, కాంటాక్ట్ కింద నియమిస్తున్న ఉద్యోగాల్లో వికలాంగులు నియమించాలని,పార్కింగ్ ప్లేస్ లో వికలాంగులకు ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు. నూతనంగా వచ్చిన కమిషనర్ ని పూల మొక్కతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాబోయే కాలంలో దివ్యాంగుల కోసం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ,జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ సర్కిల్ ఆఫీసులో లిఫ్ట్ ఆపరేటర్లుగా వికలాంగులు నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు రామచందర్ జంగిల్ శ్రీనివాస్ ముత్యాలు పంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తలసేమియా నిర్మూలనకు టీఎస్సీఎస్ కృషి

అమీర్ పేట,మేజర్ న్యూస్: తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ (టీఎస్సీఎస్) ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది.ఈసందర్భంగా టీఎస్సీఎస్ బృందం తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను గురువారం కలిసి రాష్ట్రంలో తలసేమియా నిర్మూలనకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేసింది. వైద్యులు వ్యాధిపై అవగాహన కల్పించి, చికిత్స, నివారణా పద్ధతులను గవర్నరుకు వివరించారు. అనంతరం టీఎస్సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ మాట్లాడుతూ చికిత్స కంటే నివారణే మేలు అనే నినాదంతో 2035 నాటికి తలసేమియా జననాలను పూర్తిగా నిలిపివేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఉదయం సంస్థ నిర్వహించిన ర్యాలీలో రోగులు,వారి కుటుంబ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారని పేర్కొన్నారు.తలసేమియా బాధితుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.అదే విధంగా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో తలసేమియా నివారణ, నిర్వహణ,చికిత్సపై జరిగిన చర్చలో నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారని వెల్లడించారు.ఈ జన్యు వ్యాధి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.




# బండారి రాజిరెడ్డి మృతి సబ్బండ వర్గాలకు తీరని లోటు : పత్తి కుమార్



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృాఎతి సబ్బండ వర్గాలకు తీరని లోటు అని మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ అన్నారు. గురువారం హబ్సిగూడ లోని ఆయన నివాసానికి వెళ్లి రాజిరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి, కాంగ్రెస్ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ రాజిరెడ్డి అన్న నాకు రాజకీయ ఓనమాలు నేర్పించిన మొదటి గురువని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.నాలాంటి ఎంతో మందిని రాజకీయాల్లోకి ఇసుకొచ్చి ఓనమాలు దిద్దించిన దేవుడని కంటతడి పెట్టుకున్నారు.అలాంటి వ్యక్తి నేడు మన మధ్యలో లేక పోవడం బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగశేషు, సీనియర్ నాయకు లు, మొసలి శ్రీని వాస్ రెడ్డి, నాగరాజు, సద్గుణ రావు సింగం కిరణ్,శ్రీధర్ రెడ్డి, వినోద్,సాయి తదితరులు పాల్గొన్నారు

## 10 వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సన్మానం

### విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : విద్యార్థులు బాగా చదవి తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరో హించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మల్కాజిగిరి నియోజకవర్గంలోని మల్కా జిగిరి, నేరేడ్ మెట్, మౌలాలి లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 10 వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించడంతో విద్యార్థు లను, వారి తల్లిదండ్రులను, అధ్యాప కులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్, ప్రభుత్వ పాఠశాలల ప్రధాన అధ్యాపకులు సురేష్, సరస్వతి, వెంకటరమణ, విజయకుమా రి, కిరణ్మయి, దమయంతి, సింధు కాలేజ్ ప్రిన్సిపల్ మల్లికార్జున్, ప్రొబైల్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఇందుమతి, వినూత్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వ్యభిచారం ... అపచారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ లో గుట్టుగా సాగుతున్న వ్యభిచార కేంద్రంపై నారాయణ గూడ పోలీసులు దాడి చేసి నిర్వాహకులను అరెస్టు చేశారు. బుధవారం రాత్ర స్టేషన్ కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ యు. చంద్రశేఖర్, డిఐ ఎస్ ఐ వెంకటేష్ ,టాస్క్ ఫోర్స్ ఎస్సై కరుణాకర్ రెడ్డి మరియు ఇతర సిబ్బందితో కలిసి కేంద్రం ఆశ్రయి మాన్సన్, ప్లాట్ నెంబర్ 302 పై దాడి చేసి ఇరువురు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని కడపకు చెందిన సంగటి నాగేశ్వర్ రెడ్డి (56), నెల్లూరు కి చెందిన వంట పని చేసే సి ప్రభావతి (62) లుగా గుర్తించారు. అక్కడే ఉన్న ఇద్దరు విటులు, ఇద్దరు బాధితురాళ్లను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు రూ 3000 నగదు, ఆరు కండోమ్ ప్యాకెట్స్, రెండు సెల్ ఫోన్లను ఆ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులు ఇద్దరిని గురువారం రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచారు. బాధితురాలను కోర్టు ఆదేశానుసారం ప్రజ్వల హోమ్ కి తరలించారు. నిందితుడు నాగేశ్వర్ రెడ్డి గతంలో కూడా పలుమార్లు వ్యభిచారం కేసులో అరెస్ట్ అయినట్లు విచారణలో తేలింది.ఇతనీ పై 2004లో చిక్కడపల్లి, 2008లో పంజాగుట్ట, 2012లో జూబ్లీహిల్స్ స్టేషన్లలో కేసులు రిజిస్టర్ అయినట్లు సీఐ తెలిపారు

## బండారు రాజిరెడ్డి మృతికి ఆకుల రాజేందర్ సంతాపం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి మృాఎతి పట్ల మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ సంతాపం వ్యక్తం చేశారు. హబ్సీ గూడలోని రాజిరెడ్డి నివాసానికి వెళ్ళి ఆయ న భౌతికకాయానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. మృాఎతుని కుటుంబీ కులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపా న్ని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ..దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో 2009 నుంచి 2014 వరకూ ఉప్పల్ ఎమ్మె ల్యేగా బండారు రాజిరెడ్డి,మల్కాజిగిరి నుంచి తాను ఎమ్మెల్యేగా పని చేసి ప్రజలకు సేవలం దించామని తెలిపారు. రాజిరెడ్డి తన జీవి తాంతం ఉప్పల్ ప్రజల కోసం ఎనలేని సేవ లందించారని కొనియడారు. ఓ మంచి మిత్రుడును కోల్పోవడం బాధాకరమని ఆకుల రాజేందర్ అన్నారు.

## ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతికి కాప్రా ప్రెస్ క్లబ్ ఘన నివాళి




ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బండారి రాజి రెడ్డి మృాఎతికి కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ కాప్రా మున్సిపల్ చైర్మన్గా, ఉప్పల్ నియోజవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన జననేత బండారి రాజి రెడ్డి మృాఎతి తీరని లోటు అని అన్నారు.ఉప్పల్ నియోజకవర్గం ను ఎంతో అభివృాఎద్ధి పరిచి, పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సేవలు అందించారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు నరసింహులు, బెలిదె అశోక్, జి హరిప్రసాద్, ముఖేష్ గౌడ్, జి శ్రీనివాసరావు, వెంకట్, కీర్తి శ్రీనివాస్, యాటా రాజు, జి రోజా రాణి, వి శ్రీరామచంద్రమూర్తి, వెంకటాపురం రవి, గంగి కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాలకు సంఘీభావంగా ఆప్ నేతల ప్రదర్శన

▸▸ ఉగ్రవాద నిర్మూలనలో భారతదేశానికి ప్రపంచ దేశాలు మద్దతు ఇవ్వాలి ఆపరేషన్ "సిందూర్" విజయవంతం అవ్వాలి

▸▸ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ▸▸ త్రివిధ దళాల ధైర్యానికి వందనం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాకిస్తాన్ భూభాగంలో బహుళ ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసిన భారత త్రివిధ దళాల ధైర్యానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ వందనాలు చెప్పారు. ఆపరేషన్ "సిందూర్" విజయం కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్, ట్యాంక్ బండ్ అంబెద్కర్ విగ్రహం వద్ద గురువారం ఆమ్ ఆద్మీ పార్టీ భారత సాయుధ దళాలకు సంఘీభావంగా ప్రదర్శన నిర్వహించింది. ఉగ్రవాదంను నిర్ములించాలి, పాకిస్థాన్ నశించాలి, భారత్ మాతాకీ జై అంటూ ఆప్ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్బంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కర్మాగారాలను అంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ఆప్ పూర్తి మద్దతు తెలుపుతుందని తెలిపారు. భారతదేశంలో ఉగ్రవాద దాడులను అమలు చేయడంలో పాల్గొన్న జైష్-ఎ-మొహమ్మద్ మరియు లష్కరే-ఎ-తోయిబా అగ్ర నాయకులను నిర్మూలించే ఉద్దేశ్యంతో ఆపరేషన్ "సిందూర్" పేరుతో భారత దళాలు లక్ష్యాలను చేరుకోవడం గొప్ప విజయమన్నారు. జాతీయ భద్రత పై కేంద్ర ప్రభుత్వంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ అండగా నిలవాలని అయన విజ్ఞప్తి చేసారు. భారత సైన్యం ఆపరేషన్ "సిందూర్" ను ప్రారంభించడం వల్ల పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్న భారతదేశానికి ప్రపంచ దేశాలు మద్దతు ఇవ్వాలని, అన్ని దేశాలు భారతదేశంతో చేతులు కలపి ప్రపంచంలో శాంతియుత వాతావరణం సృష్టించడానికి బలంగా కృషి చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు జావీద్ షరీఫ్, డా. లక్ష్య నాయుడు, సుధారాణి, అజీజ్ బేగ్, షాబాజ్, సిద్దార్థ్, ఎస్.ఎన్.రెడ్డి, రమ్య గౌడ్, విశాలి, లియాఖత్ ఖాన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద స్థావరాలపై దాడులను హర్షిస్తూ ఆటోనగర్ లారీ యజమానుల భారీ ర్యాలీ

▸▸ మనము మన దేశం – యుద్ధం అనివార్యమైతే ▸▸ భారత సైన్యానికి మా లారీ అసోసియేషన్స్ ఉచిత సేవలకు సిద్ధం

▸▸ తెలంగాణ స్టేట్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందారెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:గత నెల 22 వతేదీ కాశ్మీర్‌లోని పెహల్గాంలో హిందూ టూరిష్టులపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులు చేసి 28 మందిని హత్య చేసిన సంఘటనకు స్పందించిన భారత ప్రధాని నరేంద్ర మోఢీ మూడు రోజుల క్రితం అర్ధరాత్రి ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో గల తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత త్రివిధ దళాలు ఏక కాలంలో దాడులు చేసి ఉగ్రవాదులను మట్టుబెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తు ఆటోనగర్‌లోని గంగా జమున చౌరస్తా నుంచి రాజధాని హోటల్ చౌరస్తా మీదుగా వనస్థలిపురం సుష్మా చౌరస్తా వరకు లారీ యజమానులు బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందారెడ్డి మాట్లాడుతూ తీవ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ మీద ఇలాంటి సర్జికల్ స్రైక్స్ ఇలాంటి ఆపరేషన్స్ మరెన్నో నిర్వహించాలని ధానికి భారత ప్రజలందరుకూడా మద్దతు పలుకుతారన్నారు. భారత ప్రధానికి, భారత జవాన్లకు ఎల్లవేళలా సహకరిస్తామని అవసరమైన పక్షంలో యుద్ధం వస్తే తమ లారీల ద్వారా తమ వంతుగా ఉచిత సేవలు అందించడానికి సిద్దంగా ఉన్నామని బూడిద నందారెడ్డి పేర్కొన్నారు. ఉగ్రవాదులను తయారు చేస్తున్న మదర్సాల విషయం పట్ల పాలకవర్గాలు ప్రత్యేక




దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద రాంరెడ్డి, ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సర్వి రాజుగౌడ్, కొత్తపేట ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షులు నర్రి వెంకన్న, రాష్ట్ర నాయకులు కొండల్‌రెడ్డి, అల్వాల్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, బచ్చనగోని జగదీష్ యాదవ్, జంగారెడ్డి, దేవనబోయిన మహేష్ యాదవ్, లగ్గోని శ్రీధర్, సుర్వి రవి, గోధుమగడ్డ జంగారెడ్డి, సురుగురు మల్లారెడ్డి, అంతటి నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి కన్నుమూత







కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి గురువారం ఉదయం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. 2009 లో ఆయన, ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొంది ఐదేళ్ళ పాటు ప్రజలకు తన సేవలందించారు. రాజిరెడ్డి మృతి పట్ల వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ సంతాపాన్ని తెలిపి, ఘనంగా నివాళులర్పించారు.

పెద్ద ఎత్తున నియోజక వర్గ ప్రజలు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యల్లో హాజరై బండారి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి హబ్సిగూడ లోని మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభం అవుతుంది.

రాజిరెడ్డి మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం..

కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి మరణం పార్టీకి తీరని లోటు : మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి మరణం నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అని చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామా రమణారెడ్డి అన్నారు. ఆయన మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనట్లు పేర్కొన్నారు. భౌతిక కాయాని సందర్శించి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామ రమణారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. నిస్వార్థంగా సేవలు అందించి ప్రజల నుండి మంచి పేరు సంపాదించారని అన్నారు.

## ఎంజె కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని ఎంజె కాలనీలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను గురువారం మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..మౌలాలి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నానని తెలిపారు. కాల నీలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు ని వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని చెప్పా రు. అభివృద్ధి పనులలో ప్రజలు భాగస్వా ములు కావాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్ చౌదరి, లక్ష్మీకుమారి, దేవేందర్ జీ తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చెయ్యండి : ఐలాపురం రాజశేఖర్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక వాడలో మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చెయ్యాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడాతూ దేశంలోనీ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల కు నష్టం చేసే 4లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని, రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం నీ డిమండ్ చేసారు. కార్మికులకు కనీస వేతనం దేశం లో అందరికీ సమాన పనికీ సమాన వేతనం గా 26000రు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం యాజమాన్యంలకు కొమ్ము కాస్తూ వారి ప్రయోజనాల కోసం కార్మికులను బానిసలుగా చెయ్యడం కేంద్ర ప్రభుత్వం వక్రా బుద్ది స్పష్టంగా అర్ధం అవుతుంది అని ఆవేదన వ్యకం చేసారు. కార్మికులు అందరూ ఐక్యంగా మే 20 న జరిగిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సంఘటిత, అసంఘటిత,రాష్ట్ర వ్యాప్త రంగా కార్మికులను కోరారు. ఈ కార్యక్రమం లో కుమార్, గణేష్, సత్యనారాయణ రెడ్డి,బాబురావు, రహీమ్, వినేష్ గౌడ్, భాస్కర్ పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మనవడు అన్నప్రాసన సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో కార్యక్రమం ఘనంగా జరిగింది.. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్న తర్వాత వేద పండితులు వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనాలు అందించారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు.. కుమారుడు సందీప్ రావు దంపతులు ..తులసిరావు దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

# దుర్వాసనతో పోరాడటానికి ఆయుర్వేద విధానం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : దుర్వాసన, లేదా హాలిటోసిస్, సామాజికంగా బాధ కలిగించవచ్చు, విశ్వాసం వ్యక్తుల మధ్య పరస్పర చర్యలను ప్రభావితం చేస్తుంది. ఇది తరచుగా పేలవమైన నోటి పరిశుభ్రత, ఆహార ఎంపికలు, పొగాకు దుర్వినియోగం, కొన్ని మందులు లేదా అంతర్లీన ఆరోగ్య పరిస్థితుల నుండి వస్తుంది. అప్పుడప్పుడు నోటి దుర్వాసన సర్వసాధారణం, తరచుగా ఆహార వినియోగం లేదా ఉదయం శ్వాసకు సంబంధించినది. అయినప్పటికీ, నిరంతర హాలిటోసిస్ చిగుళ్ల వ్యాధి లేదా నోరు పొడిబారడం వంటి అంతర్లీన సమస్యకు సంకేతం కావచ్చు. నోటి దుర్వాసన యొక్క కారణాలను అర్థం చేసుకోవడం దానిని సమర్థవంతంగా పరిష్కరించడానికి మొదటి అడుగు. నోటి దుర్వాసన యొక్క సాధారణ కారణాలు: నోటి దుర్వాసన ప్రధానంగా నోటిలో బ్యాక్టీరియా పేరుకుపోవడం వల్ల వస్తుంది. బాక్టీరియా ఆహార కణాలను విచ్ఛిన్నం చేస్తుంది, దుర్వాసనతో కూడిన సల్ఫర్ సమ్మేళనాలను ఉత్పత్తి చేస్తుంది. నోరు పొడిబారడం, ధూమపానం చేయడం, ఉల్లిపాయలు వెల్లుల్లి వంటి కొన్ని ఆహారాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. బాక్టీరియా నోటి యొక్క వెచ్చని, తేమతో కూడిన వాతావరణంలో, ముఖ్యంగా నాలుకపై వృ్ఎద్ధి చెందుతుంది, ఇక్కడ అవి పేరుకుపోతాయి, వాసన కలిగించే సమ్మేళనాలను ఉత్పత్తి చేస్తాయి. పేలవమైన నోటి పరిశుభ్రత పద్ధతులు, బ్రష్ మరియు ఫ్లాస్లను క్రమం తప్పకుండా విస్మరించడం వంటివి ఈ బ్యాక్టీరియా వృ్ఎద్ధి చెందడానికి అనుమతిస్తాయి. నోరు పొడిబారడం, తరచుగా మందులు లేదా వైద్య పరిస్థితుల వల్ల లాలాజలం ఉత్పత్తిని తగ్గిస్తుంది,ఇది సాధారణం గా నోటిని శుభ్రపరచడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలు రక్తప్రవాహంలోకి శోషించబడతాయి ఊపిరితిత్తుల ద్వారా ఊపిరితిత్తుల ద్వారా బయటకు వచ్చే సమ్మేళనాలను కలిగి ఉంటాయి, నోటి దుర్వాసన కు దోహదం చేస్తాయి. తాజా శ్వాస కోసం ఆయుర్వేద ప్రయోజనం: లవంగం, వేప పుదీనా వంటి యాంటీ బాక్టీరియల్ లక్షణాలతో కూడిన పదార్థాలను ఉపయోగించడం వల్ల నోటి తాజాదనాన్ని కాపాడుకోవచ్చు. లవంగంలోని సహజ సమ్మేళనాలు దుర్వాసన కలిగించే బ్యాక్టీరియాతో పోరాడుతాయి. వేప ఫలకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా రిఫష్ అనంతర రుచిని వదిలివేస్తుంది. డాబర్ రెడ్ పేస్ట్ దీర్ఘకాలిక తాజాదనాన్ని అందించడానికి ఈ సహజ పదార్థాల శక్తిని ఉపయోగిస్తుంది. అంతేకాకుండా, డాబర్ రెడ్ పేస్ట్కు, సీల్ ఆఫ్ యాక్సెప్టెన్స్ లభించింది, నోటి దుర్వాసనను ఎదుర్కోవడంలో మరియు మొత్తం నోటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో దాని ప్రభావాన్ని నిర్ధారిస్తుంది. తాజా శ్వాసను నిర్వహించడానికి చిట్కాలు: తాజా శ్వాసను నిర్వహించడానికి చిట్కాలు డాబర్ రెడ్ పేస్ట్ని ఉపయోగించి ప్రతిరోజూ బ్రష్ చేయడం మరియు రిఫష్ ప్రభావవంతమైన శుభ్రత కోసం ఫ్లాసింగ్ చేయడం. బ్రష్ చేయడం వల్ల దంతాలు చిగుళ్ల నుండి ఫలకం బ్యాక్టీరియా తొలగిపోతుంది, అయితే ఫ్లాసింగ్ దంతాల మధ్య చిక్కుకున్న ఆహార కణాలను తొలగిస్తుంది. టంగ్ స్క్రాపర్ లేదా టూత్ బ్రష్తో నాలుకను శుభ్రం చేయడం వల్ల నాలుక ఉపరితలంపై పేరుకుపోయిన బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడుతుంది. లాలాజల ఉత్పత్తికి మద్దతు ఇవ్వడానికి హైడ్రేటెడ్గా ఉండటం చాలా అవసరం. లాలాజలం నోటిని శుభ్రపరచడానికి మరియు ఆమ్లాలను తటస్తం చేయడానికి సహాయపడుతుంది. ఉల్లిపాయలు వెల్లుల్లి వంటి దుర్వాసనకు దోహదపడే బలమైన వాసన గల ఆహారాలను నివారించడం కూడా ఉపయోగకరం గా ఉంటుంది. నోటి దుర్వాసనకు దోహదపడే ఏదైనా అంతర్లీన నోటి ఆరోగ్య సమస్యలను గుర్తించడానికి మరియు చికిత్స చేయడానికి రెగ్యులర్ డెంటల్ చెక్-అప్లు ముఖ్యమైనవి.

# ఆయుర్వేదం మన సంప్రదాయ వైద్యం

## నల్లగండ్లలో ఆయుర్వేద క్లినిక్ ప్రారంభించిన రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఆయుర్వేదం మన సంప్రదాయ చికిత్స, మందుల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా అన్నారు. నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందు ఆయుర్వేద ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాస్పిటల్ వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ప్రాచీన వైద్య చికిత్సలు ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద హాస్పిటల్ ను అందరికీ అందుబాటులో ఉండేలా నల్లగండ్లలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆయుర్వేద చికిత్స ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. ఎంతోకాలంగా ఆయుర్వేద చికిత్స విధానాలను అనుసరిస్తున్నారని, తద్వారా 35 ఏళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వానికి సేవలందించానన్నారు. మానసిక, శారీరక రుగ్మత లతో పాటు దీర్ఘకాలిక రోగాలకు సైతం మెరుగైన వైద్య చికిత్సలు ఆయుర్వేదంలో అందుబాటులో ఉన్నాయని వైద్యులు ప్రదీప్ నోరి అన్నారు. ఈ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ పవన్ మల్లాడి, కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్ అల్లం, డాక్టర్ స్మృ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్‌తో....జగదీశ్వర్ గౌడ్ సమావేశం

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ ను గురువారం మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృ్ఎద్ధి పనులపై విద్యుత్ దీపాల నిర్వహణ నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు పై ముఖ్యంగా హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా పైప్ లైన్ రోడ్డు పనులను వేగవంతం చేయాలనీ కోరారు. గ్రేటర్ హైదరాబాద్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ స్టాండింగ్ కమిటీ దృ్ఎష్టికి ఈ విషయాలను చర్చించాలని కూడా ప్రణాళిక వేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ వెంట నాయకులు అభిషేక్ గౌడ్,ఎలక్ట్రికల్ ఎస్ఈ మమత ఉన్నారు.



# గచ్చిబౌలి డివిజన్ సమస్యలపై జెడ్‌సిని కలిసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమంత్ భోర్ఖడే ను గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను, చేపట్టవలసిన పలు అభివృ్ఎద్ధి పనులపై జోనల్ కమీషనర్ తో చర్చించామని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృ్ఎద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యంగా చెరువుల అభివృ్ఎద్ధి, పార్కుల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రంగారెడ్డిలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీ, బంగ్లాదేశీ, రోహింగ్యాలను బహిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

## - బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రంగారెడ్డి జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల జాతీయ బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు వనంపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో బీజేపీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ మధుసూదన్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్లు మొద్దు లచ్చి రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, చింతల సురేందర్ యాదవ్, బండారు భాస్కర్, నందికొండ గీతా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సీఎంఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను గురువారం మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతులు మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో మీనాక్షికి రూ 60,000, జ్ఞానేశ్వర్ కు రూ 28,000, రవీందర్ కు రూ 19,500 , మహేష్ సింగ్ కు రూ 18,000 మంజూరైనాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎ స్ నాయకులు వెంకన్న, అమీనుద్దీన్, శోభన్, దినేష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నా రు.

# బాధిత కుటుంబాలకు సాయం

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్ బీ నగర్ నియోజక వర్గంలోని నాగోల్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో ఇటీవల గుడిసెలు దగ్ధమైన విషయం తెలిసిందే. దీంతో ప్రభుత్వం నుంచి తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి గురువారం రూ.10 వేల చొప్పున అధికారులు అందించారు. ఘటన జరిగిన రోజు కాంగ్రెస్ పార్టీ కానిస్టెన్సీ ఇంచార్జ్ మధుయాష్కీ గౌడ్ గుడిసెల ప్రాంతాన్ని సందర్శించి, బాధితులను పరామర్శించి వారికి తన వ్యక్తిగతంగా రూ.3 వేల చొప్పున, బియ్యాన్ని అందజేశారు. అనంతరం కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ తో మాట్లాడి బాధిత కుటుంబాలకు కనీసం రూ.10 వేలు ఇచ్చేందుకు ఒప్పించారు. దీంతో తహసిల్దార్ వాణి, ఆర్ఐ అశ్వినీ, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మంజుల రెడ్డి, నాయకులు చెరుకు భవాని గౌడ్, చెరుకు చిరంజీవి, ఊరి పక్క రవి, రజిని రావు, రాజేశ్వరి, బొంగు వెంకటేష్ గౌడ్, బద్రు నాయక్, వెంకట్రాం నాయక్ తదితరులతో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు.



# కొత్తపేటలో లక్ష్మీస్ సలోన్,అకాడమీ తొలి శాఖ వైభవంగా ప్రారంభం



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : కొత్తపేటలోని ఆర్‌కె పురంలోని అల్కాపురి కాలనీలో లక్ష్మీస్ సలోన్, అకాడమీ తమ తొలి శాఖను వైభవంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజెపి నాయకుడు సోమ రంగారెడ్డి, ఆర్‌కె పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్, ఎన్. పవన్ కుమార్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు డి. భాస్కర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సంస్థ భాగస్వాములు నగేష్, లక్ష్మి ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ, నేటి జీవనశైలిలో ఆకర్షణీయత మరియు సౌందర్యం అనేవి ఎంతో ముఖ్యం కాగా, వాటి పరిరక్షణకు నైపుణ్యం, నాణ్యత, పరిశుభ్రత కలిగిన సేవలే అవసరమని అభిప్రాయపడ్డారు. ఆ దిశగా లక్ష్మీస్ సలోన్, అకాడమీ తీసుకున్న ముందడుగు అభినందనీయమని ప్రశంసలు కురిపించారు. సెలబ్రిటీలకు, యువతకు అవసరమైన ట్రెండీ గ్రూమింగ్ సేవలందించడంలో నిపుణత కలిగిన ఈ సంస్థ హెయిర్‌కట్‌లు, కలరింగ్, టెక్స్చరైజింగ్, షాంపూలు, ఫేషియల్స్, మేకప్, బ్రైడల్ ప్యాకేజీలు తదితర విభాగాల్లో అత్యుత్తమ సేవలను అందిస్తోంది. పండ్ల సారాలతో, గులాబీ రేకులతో, మూలికలతో తయారైన ఫేషియల్ చికిత్సలు ఈ సలోన్ ప్రత్యేకత. వినియోగదారుల వయస్సు, చర్మ స్వభావాన్ని బట్టి వ్యక్తిగతమైన సేవలను అందించడం మరో ముఖ్యాంశంగా నిలిచింది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ఈ అవుట్‌లెట్‌లో ఆధునికతకు తోడు సాంప్రదాయ శైలులను సమన్వయం చేసి, విశ్రాంతిని కలిగించే వాతావరణంలో సేవలు అందించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. నైపుణ్యం కలిగిన నిపుణుల బృందం ద్వారా ప్రతిఒక్కరికీ అధిక స్థాయి సేవలందించేందుకు తాము సిద్ధమై ఉన్నామని చెప్పారు. ఇంతేకాక, సంస్థకు చెందిన అకాడమీ ద్వారా మేకప్, హెయిర్ డిజైనింగ్, బ్యూటీ థెరపీ రంగాల్లో ప్రొఫెషనల్ శిక్షణలతోపాటు, ఉద్యోగ అవకాశాలు కల్పించే కోర్సులు అందుబాటులో ఉన్నాయి. దేశవిదేశాలలో గుర్తింపు పొందిన సర్టిఫికేట్లు అందించే ఈ శిక్షణ ద్వారా ఎంతోమందికి కెరీర్‌లో మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ, "మా ప్రయాణం సలోన్ స్థాపనతో మొదలవుతుంది గానీ, ఇది వినియోగదారులకు విశ్వాసం ఇచ్చే ఒక జీవిత అనుభవంగా రూపుదిద్దుకుంటుంది. ప్రతి సేవా విధానం వెనుక ప్రామాణికత, నిపుణత, కస్టమర్ సంతృప్తి అనే మూడు మూల స్తంభాలు నిలుస్తాయి" అన్నారు. నగేష్ మాట్లాడుతూ, "లగ్జరీ మరియు నిర్మాణాత్మక విద్య యొక్క సమ్మేళనం ఈ సంస్థకు ప్రత్యేకతను తీసుకువచ్చింది. కస్టమర్లకు అత్యుత్తమ సేవలిచ్చేందుకు మేము నాణ్యతకు కట్టుబడి ఉన్నాము. అలాగే యువతలో ఉత్సాహం ఉన్నవారిని శిక్షణతో ప్రోత్సహించి పరిశ్రమలోకి తీసుకురావడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఒక్క చోటే అందం, విద్య, కెరీర్ అభివృద్ధి అవకాశాలను కల్పించే లక్ష్మీస్ సలోన్,అకాడమీ హైదరాబాద్ నగరంలో బ్యూటీ రంగానికి కొత్త దిక్సూచి కాబోతుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

## పేద కుటుంబానికి ఆపన్న హస్తంగా కాలనీ సంక్షేమ సంఘం

- పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకున్న శక్తినగర్ వాసులు
- సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత : అబ్బనగోని అజయ్‌యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కాలనీలోని పేద కుటుంబానికి శక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘం తమ వంతు సహకారం అందించింది. శక్తినగర్ రోడ్ 4/ఎఫ్ లో ఉన్న కటిక శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందాడు. శ్రీనివాస్ ది పేద కుటుంబం కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకోవడానికి కాలనీ వాసులు ముందుకు వచ్చి వారి పదో రోజు కార్యక్రమానికి 55 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజే శారు. కాలనీలో ఉన్నపేద కటుంబానికి కాలనీ అంతా తోడుగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించడానికి కాలనీ సంక్షేమ సంఘం కూడా ముందుంటుందని కాలనీ అధ్యక్షులు అబ్బనగోని అజయ్‌యాదవ్ తెలిపారు. సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. సహకారం అందించిన వారిలో ఎండి ఖాదర్, కాసర్ల వెంకట్‌రెడ్డి, గంజి కృష్ణ, కొత్త కిష్టయ్య, సంతోష్‌రెడ్డి, శ్రీధర్, పైళ్ల మహేందర్‌రెడ్డి, మాలింగం, పొడిసేటి సత్యనారాయణ, జింకపల్లి రాంరెడ్డి, లక్ష్మయ్య, రవీందర్‌రెడ్డి, సుబాష్‌రెడ్డి, లింగాచారి, జూలూరు లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ నగర్‌లో శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు

### శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘము దేవాలయం ట్రస్ట్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ లో శ్రీ వాసవి మాత జయంతి రంగ రంగ వైభవం గా నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సంఘము%ఙ% దేవాలయం ట్రస్ట్ ఆద్వర్యం లో ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పరుచూరి ఎల్.వి. సుదర్శన్, మాజీ అధ్యక్షులు యూ. శ్రీనివాస్, నూతన అధ్యక్షులు వి.వెంకటేష్, జనరల్ సెక్రటరీ కె.సుధాకర్, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఇందిరానగర్ రాఘవ రెసిడెన్సి లో నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వహించేటట్టు అమ్మవారికి ప్రయేకపూజలు, కుంకుమ పూజలు, హారతులు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని, నేడు జరుగుతున్న పాకిస్థాన్ తో యుద్ధం లో భారత దేశానికీ, సైనికులకు శక్తీ నిచ్చి, దేశ ప్రజలందరికీ బహిర్యానివ్వాలని కోరారు.

## మే 11 న మదర్స్ డే సందర్భంగా మెగా రక్త దాన శిబిరం

### మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్



వనస్థలిపుర ం,మేజర్‌న్యూస్ఃఈనెల 11 వ తేదీన మదర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త= చేపూరి శంకర్ తెలిపారు. దేశంలో రోజుకు 12 వేల మంది తల సేమియా బాధితులు చనిపోతున్నారని, వారి మరణాలను అరికట్టడానికి సరిపడా రక్త నిల్వలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం రక్తాన్ని సెకరించి బాధితులకు అందించడానికి మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ముందుకు సాగుతుదని ఆయన తెలిపారు. సమాజ హితం కోరుతు ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరు రక్త దాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేయడం ద్వారా బాధితులకు అండగా నిలవాలని కోరారు.

## టులి రీసెర్చ్ సెంటర్ ఫర్ ఇండియా స్టడీస్ ప్రారంభం

**- భారతదేశం యొక్క కళాత్మక, సాంస్కృతిక, మేధో వారసత్వాలకు ప్రాప్యతను ప్రజాస్వామ్యం చేయడం**




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశ ఆధునిక, సమకాలీన లలిత కళలు, ప్రసిద్ధ కళలు, సినిమా, ఫోటోగ్రఫీ, ఆర్కిటెక్చరల్ వారసత్వం, గ్రాఫిక్ కళలు, జంతు సంక్షేమం మరియు సాంస్కృతిక ఆర్థిక శాస్త్రం మరియు ఆలోచనలపై అత్యంత సమగ్రమైన సమగ్ర దృశ్య-పాఠ్య జ్ఞాన స్థావరానికి ఉచిత, బహిరంగ ప్రాప్యతను అందించే ఒక కొత్త డిజిటల్ ప్లాట్‌ఫామ్ టులిరెస్చర్‌సెంటర్.ఆర్గ్‌ను ప్రారంభించినట్లు తులి రీసెర్చ్ సెంటర్ ఫర్ ఇండియా స్టడీస్ గర్వంగా ప్రకటించింది, తద్వారా భారతదేశ అధ్యయనాలకు కొత్త భావనాత్మక చట్రాన్ని అనుమతిస్తుంది. ఈ వేదిక ప్రారంభం నెవిల్లే తులి యొక్క మూడు దశాబ్దాల సాంస్కృతిక సంస్థ నిర్మాత ప్రయాణానికి పరాకాష్టగా నిలుస్తుంది, ఇది హార్ట్ (ది తులి ఫౌండేషన్ ఫర్ హొలిస్టిక్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్ట్, 1995%-%99) స్థాపనతో ప్రారంభమై, ఒసియన్స్ కానాయిసర్స్ ఆఫ్ ఆర్ట్ (2000%-%21) ద్వారా వనరాజా సాంక్చురీ %ఙ% హాస్పిస్ (2015-) వరకు కొనసాగింది మరియు ఇప్పుడు టి.ఆర్.ఐ.ఎస్. తో ముగుస్తుంది - ఇది ప్రజా మరియు పండితుల నిశ్చితార్థం కోసం విస్తృతమైన ఆర్కైవ్, నాలెడ్జ్ బేస్ మరియు లైబ్రరీపై పరిశోధన చేయడానికి మరియు పంచుకోవడానికి అంకితమైన సంస్థ. విద్య, ట్రాన్స్‌డిసిప్లినరీ నాలెడ్జ్-బిల్డింగ్ మరియు సిద్ధాంతం, అనుభవం మరియు ఆర్కైవల్ సంరక్షణ యొక్క సమగ్ర సంభావిత చట్రంలో ఇమేజ్-టెక్స్ట్-ఆడియో లెర్నింగ్ యొక్క కలయికపై తులి యొక్క మార్గదర్శక ఆలోచనలు ఈ ప్రయత్నాలను రూపొందించాయి. జ్ఞానం విస్తృతమైనది, స్వేచ్ఛగా మరియు భాగస్వామ్యమైనదిగా ఉండే మేధోపరమైన విచారణ యొక్క స్వయంప్రతిపత్తి స్థలాల సృష్టిని అతని దృష్టి స్థిరంగా సమర్థించింది.

# శివ కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం..



ముషీరాబాద్0మేజర్ న్యూస్ :కామారెడ్డి జిల్లా జుక్కల్ గ్రామానికి చెందిన యువకవి,యెన్గుందె శివకుమార్ కి ఉస్మానియా విశ్వ విద్యా లయం ఓరి యంటల్ విభాగంలో సోమవారం డాక్టరేట్ ప్రకటించింది. తెలంగాణ సాహిత్యంలో చేనేత వృత్తి జీవన చిత్రణ కథలు-సామాజికత"అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ కళాశాల డీన్ డాక్టర్ బి. రాజారత్నం పర్యవేక్షణలో వై శివకుమార్ పరిశోధన చేసి పిహెచ్డి పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం ఓరియంటల్ విభాగం డీన్ సూపర్వైజర్ డాక్టర్ బి.రాజారత్నం తెలంగాణ సారస్వత పరిషత్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.సిల్మానాయక్ ఓరియంటల్ విభాగం బి.ఓ.ఎస్ చైర్మన్ డాక్టర్ ప్రేమ్ కుమార్ డాక్టర్ లలిత పరిశోధక విద్యార్థి వై. శివకుమార్ ను అభినందించారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినపురం డివిజన్ పరిధిలోని భుపేష్ గుప్త నగర్ వద్ద నూతనంగా నెలకొల్పిన సెసర్స్ టల్క్ యూనిసెక్స్ సెలూన్ షాప్ ను ప్రారంభించిన ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గ.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయంశక్తితో ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవలని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్యామ్,అంజలి మరియు నాయకులు శివారెడ్డి,శ్రీనివాస్ యాదవ్,సురేష్,చందు,శివ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలకు ఆదరణ ఎన్నటికీ తగ్గదు : ఎమ్మెల్యే గాంధీ

## హైదరాబాద్ మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : టెక్నాలజీ, ఈబుక్స్, ఆన్లైన్ ఎంత పెరిగినా.. పుస్తకాలకు ఆదరణ తగ్గదని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం ఆయన వివేకానందనగర్ లోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ లో నిర్వహించనున్న హైదరాబాద్ మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ బుక్ ఫెయిర్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డిజిటల్ యుగం పెరిగింది. అందరూ మొబైల్, ట్యాబ్స్ , కంప్యూటర్లలో తమకు కావాల్సిన పుస్తకాలు చదివేస్తున్నారు. సమాచారం సైతం సేకరించుకుంటున్నారు. కానీ ఎంత డిజిటలైజేషన్ పెరిగినా అచ్చు పుస్తకానికి మాత్రం ఆదరణ తగ్గడంలేదని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ నెల 16 నుంచి 25వ పదిరోజుల బుక్ ఫెయిర్ జరుగుతుందని పది రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పుస్తక ప్రియులు, విద్యార్థులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, మల్లయ్య, నరేష్ తెలంగాణ బుక్ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల(ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్బీపై నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13వ తేదిన చార్మినార్‌వద్ద మిస్ వరల్డ్ పోటీదారుల హెరిటేజ్ వాక్-సంచాలకులు హనుమంతు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మిస్ వరల్డ్-2025 పోటీలను విజయవంతంగా జరిగే విధంగా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ సంచాలకులు జెడ్ హనుమంతు కొండిబా, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ ఓల్డ్ సిటీలోని చార్మినార్, లాడ్‌బజార్,చౌమహల్లా ప్యాలెస్‌లను పర్యాటక శాఖ డైరెక్టర్ హనుమంతు ,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా,ఇతర శాఖల అధికారులతోకల్సి చేపట్టబోయే ఏర్పాట్లపై అన్ని ప్రాంతాలను సందర్శించి, తగిన నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే,10వ తేదినుంచి 3వ తేదివరకు మిల్ వరల్డ్ పోటీలను హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో భాగంగా ఈనెల 13న మిస్ వరల్డ్ పోటీదారులు హైదరాబాద్ పాత బస్తీని సందర్శించి, చార్మినార్‌వద్ద హెరిటేజ్ వాక్,లాడ్‌బజార్,చౌమెహల్లా సందర్శించనున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వ మంతా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ వేడుకలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. పోటీదారులతపాటు దేశ,విదేశాలనుంచి ఈవెంట్ కవరేజీకి సుమారు మూడువేల మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని,వివిధ దేశాలనుంచి పోటీకివచ్చే వారిని తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలతో స్వాగతించాలని,పోటీలు పూర్తి అయ్యేంతవరకు ఏక్కడకూడ చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు అద్వితీయంగా ఉండాలన్నారు. మిస్ వరల్డ్ పోటీదారుల



సందర్శనను పురస్కరించుకుని ఏర్పాట్లు పకడ్బందిగా ఉండాలని, భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చూడాలని, అవసరమైన,రవాణా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటరమణ,పర్యాటక శాఖ,పోలీస్ శాఖ, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివ కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కామారెడ్డి జిల్లా జుక్కల్ గ్రామానికి చెందిన యువకవి, యెనుగుండె శివకుమార్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ విభాగంలో సోమవారం డాక్టరేట్ ప్రకటించింది. తెలంగాణ సాహిత్యంలో చేనేత వృత్తి జీవన చిత్రణ కథలు- సామాజికత అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ కళాశాల డీన్ డాక్టర్ బి. రాజారత్నం పర్యవేక్షణలో యెనుగుండె శివకుమార్ పరిశోధన చేసి పిహె చ్‌డి పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం ఓరియంటల్ విభాగం డీన్, సూపర్‌వైజర్ డాక్టర్ బి.రాజారత్నం తెలంగాణ సారస్వత పరిషత్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సిల్మానాయక్, ఓరియంటల్ విభాగం బి.ఓ.ఎస్ చైర్మన్ డాక్టర్ ప్రేమ్ కుమార్, డాక్టర్ లలిత పరిశోధక విద్యార్థి శివకుమార్‌ను అభినందించారు.

# పెహల్గామ్ ఘటన బాధాకరమైనది

### ఆపరేషన్ సిందూర్.. దేశ ఐక్యతకు నిదర్శనం -రవీందర్ యాదవ్

మియాపూర్,మేజర్ న్యూస్ : ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఆనందంగా ఉందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్కు ఆపరేషన్ సింధూర్తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెన్నంటే మేము ఉంటామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. పెహల్గామ్ లో పాక్ చేసిన ఉగ్రదాడి భారత్ ఆపరేషన్ సిందూర్ తో గట్టి జవాబును ఇచ్చిందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. వుల్వామా, ఉరి ఘటనలు మరిచిపోలేనివన్నారు. పర్యాటకులను టార్గెట్ చేసి పహల్గామ్ లో ఉగ్రవాదులు దాడులు చేయడం జరిగిందన్నారు. పాక్ లోని ఉగ్రవాదులను ఏరిపారేయాలని రవీందర్ యాదవ్ కేంద్రాన్ని కోరారు. ఆపరేషన్ సిందూర్ తో ఆగిపోవద్దన్నారు. దేశంలో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# తెలుగు భాషా సదస్సు

## 300కవులతో కవిసమ్మేళనం!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలుగు భాషా చైతన్య సమితి,12వ వార్షికోత్సవం త్యాగరాయగాసభలో జరిగింది.తెలుగు భాషా చైతన్య సమితి, లక్ష్యసాధన ఫౌండేషన్,నక్కవెంకటయ్య, నక్క యాదగిరిస్వామి యాదవ్ విద్యా,స్పోర్ట్స్ ఫౌండేషన్- ఆధ్వర్యంలో తెలుగు భాషా సదస్సు, 300మందితో కవిసమ్మేళనం త్యాగరాయగానసభలో జరిగింది. తెలుగుభాషా పరిరక్షణ,అభివృద్ధి ఎన్నికల ఎజెండా కావాలని ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.కాశీం అభిప్రాయపడ్డారు. భాషాభిమానులు పెద్ద బహిరంగ సభను ఏర్పాటుచేసి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని సూచించారు. ప్రభుత్వపాఠశాలల్లో ప్రాథమికస్థాయిలో తెలుగు భాషను నేర్పించేందుకు భాషోపాధ్యాయులను నియమించాలని సూచించారు.అసెంబ్లీలో మంత్రి సీతక్కకు హిందీ ఇంగ్లీషు రాదని ఓ సహచర ఎమ్మెల్యే ఎగతాళి చేయడం దారుణమని, మాతృభాష చక్కగా మాట్లాడటమే మంత్రి సమర్థత అని ఇదే వేరేరాష్ట్రంలో జరిగితే భాషాభిమానులు పెద్ద ఎత్తున నిరసన వచ్చేదన్నారు.భాష బ్రతకాలన్నా చావాలన్నా మార్కెట్ శక్తులు ,భావజాల వ్యాప్తి దోహదపడ్డాయని కాసీం అన్నారు.దేశ హోంమంత్రి ఇటీవల సంస్కృతం అందరూ నేర్చుకోవాలని చెప్పడం సరికాదన్నారు.పదోతరగతిలో తెలుగులో విద్యార్థులు అధిక సంఖ్యంలో ఫెయిల్ ఐతే అది ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని తగు చర్యలు తీసుకోవాలన్నారు.తెలంగాణ సాహిత్యఅకాడమీ పూర్వ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి మాట్లాడుతూ భాషతో సాహిత్యం,సంస్కృతి ముడివడి ఉంటాయన్నారు. భాషను బతికించుకోవాలని కోరారు.ప్రజల భాషగా సజీవంగా తెలుగు వెలగాలని ఆయన కోరారు.మహాకవులు వారసత్వం స్ఫూర్తితో తెలుగును కాపాడుకోవాలని కోరారు.ఆంధ్రసారస్వత పరిషత్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఎదిగి ఉపాధ్యాయులుగా,లెక్చరర్లుగా ఎదగడం, ఓ సంస్థను ఏర్పాటు చేసి తెలుగు భాషా వ్యాప్తికి దోహదపడేందుకు ముందుకు రావడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేసారు. బడాసాబ్,ప్రొ.పిల్లలమర్రి రాములు,జయప్రకాశ్ ,ప్రజ్ఞారాజ్,గుర్నాథం, డా.రాజారత్నం,చంద్రప్రకాశ్‌రెడ్డి ,అంజనికుమాఇ...తదితరులు పాల్గొన్నారు

# యువతి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇడ్లీ తెచ్చుకుంటానని వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దఅంబర్ పేటకు చెందిన తలారి భాగ్య (21) కూలి పని చేసుకుంటూ ఉంటుంది. ఈ నెల 5 వ తేదీన ఉదయం ఇడ్లీ తెచ్చుకుంటానని చెప్పి వెళ్లింది. ఎంతకూ రాకపోవంతో గురించి కుటుంబ సభ్యులు బంధువుల వద్ద, స్నేహితుల వద్ద వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదు. తండ్రి రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి పల్లకి సేవ



హయత్ నగర్, మేజర్ న్యూస్: కొత్తపేట వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీ పీ సి సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ పల్లి ఉపేందర్ గుప్త, ప్రెసిడెంట్ వేణు, చింతల బాల రాజు, ఎల్ వీ కుమార్, నవీన్, మంజుల తదితరులు పాల్గొన్నారు.